# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, సెప్టెంబరు 19, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## బాలాపూర్ గణేష్‌కు తొలి పూజ చేసిన మంత్రి సబితా

**హైదరాబాద్:** అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన బాలాపూర్ గణనాథుడికి తొలి రోజు పూజ చేసే అవకాశం దొరకడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి, కుమారుడు కౌశిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలందరికీ మేలు జరగాలని మహేశ్వరం నియోజకవర్గం పాడిపంటలతో అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని ఎలాంటి విఘ్నాలు రాకుండా చూడాలని బాలాపూర్ వినాయకుడిని కోరుకున్నాను. నవరాత్రుల పాటు ప్రజలు పూజలు చేస్తారని దీంతో రాష్ట్రమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు. ఈ సందర్భంగా అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ ఆరా...!

## తిప్పికొట్టడం ఎలా అని 'కారు' వర్గాల్లో తీవ్ర చర్చ






**హైదరాబాద్, సెప్టెంబరు 18:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో దూకుడు పెంచింది. ప్రజలను ఆకర్షించడమే లక్ష్యంగా విరివిగా హామీలు ఇవ్వడమే కాకుండా ఇటీవల వరుసగా డిక్లరేషన్లు విడుదల చేస్తోంది. ఆదివారం జరిగిన విజయభేరి సభలోనూ కీలక వాగ్దానాలు చేసింది. ఈ ఎన్నికల హామీలపై ఇటు ప్రజలతోపాటు అటు బీఆర్ఎస్ వర్గాల్లోనూ తీవ్ర చర్చ నడుస్తోంది. కాంగ్రెసవి అలవికాని హామీలని బీఆర్ఎస్ వర్గాలు పైకి కొట్టిపారేస్తున్నప్పటికీ.. ఆయా హామీలు తమకు ఏమైనా నష్టం చేస్తాయా ? అని పార్టీ శ్రేణులు అంతర్గతంగా మల్లగుల్లాలు పడుతున్నాయి. నిజానికి, ఆదివారం నాటి సభలో కాంగ్రెస్ ఏం ప్రకటనలు చేస్తుందని బీఆర్ఎస్ శ్రేణులు ఉదయం నుంచే ఆసక్తిగా ఎదురు చూశాయి. కాంగ్రెస్ హామీలపై కొందరు నేతలు తమ అనుయాయులతో చర్చలు జరిపి ఆరాలు తీశారని తెలిసింది. అయితే, కాంగ్రెస్ హామీలను తిప్పికొట్టేందుకు ఏం చెయ్యాలి అనే దానిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా కసరత్తు చేస్తున్నారని సమాచారం. కాంగ్రెసను మించి హామీలు ఇద్దామా ? లేనిపక్షంలో కాంగ్రెస్ హామీల అమలు అసాధ్యమని ప్రజలకు చెబుదామా ?

**బీఆర్ఎస్ ముఖ్యనేతలు ఆలోచనలు చేస్తున్నట్టు తెలిసింది. ఏదేమైనా కాంగ్రెస్ దూకుడుకు కళ్లెం వేసి మూడో సారి అధికారాన్ని దక్కించుకోవాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు.**

## కేసీఆర్ రూ.12 లక్షల కోట్లు కొల్లగొట్టారు..

### కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు



**మెదక్:** ధరణి పోర్టల్‌తో సీఎం కేసీఆర్ రూ.12 లక్షల కోట్లు కొల్లగొట్టారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆరోపించారు. మెదక్‌లో ప్రజాశాంతి పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఆయన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీపై విమర్శల వర్షం కురిపించారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలన అవినీతిమయమని అన్నారు. రూ.3800 కోట్లు పెట్టి హైదరాబాద్‌లో కాంగ్రెస్ మీటింగ్ పెట్టిందని పాల్ ఆరోపించారు. "తెలంగాణకు మంచిరోజులు వచ్చాయి. గద్దర్ చనిపోయేముందు ప్రజా శాంతి పార్టీ గెలిపించాలని కోరారు. ప్రజలకు శాంతి కావాలంటే ప్రజా శాంతి పార్టీ రావాలి. బీఆర్ఎస్ భూస్థాపితం కావాలని గద్దర్ కోరుకున్నారు. ప్రజశాంతి ప్రభుత్వం ఏర్పాటైతే రూ.6 లక్షల కోట్ల అప్పు తీర్చేస్తా. మైనంపల్లి అవినీతి అంతా దేవుడు క్షమిస్తాడు. అంబేద్కర్, గద్దర్, అమరవీరుల ఆశయాలు నెరవేర్చే సత్తా ప్రజా శాంతి పార్టీకి ఉంది. కేసీఆర్ ముక్త్ తెలంగాణ, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ, బీజేపీ ముక్త్ తెలంగాణ కోరుకుంటున్నాం. తెలంగాణ రాష్ట్రంలో 10 టికెట్లు జర్నలిస్టులకు ఇస్తా. మోదీకి ఇవి లాస్ట్ ఎన్నికలు. ఈవీఎంలు వద్దు. బ్యాలెట్లు కావాలని సుప్రీం కోర్టులో అప్పీల్ చేస్తున్నాను. ఎంఐఎంకు చెందిన 7 నియోజకవర్గాలు తప్ప అన్ని నియోజకవర్గాల్లో పోటీచేస్తాం. జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతానంటే నేనే ఆపాను. కవిత అరెస్ట్ కాకుండా బీజేపీ చూస్తోంది. బీజేపీ కవితను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. బీజేపీకి బీ పార్టీ బీఆర్ఎస్.. బీఆర్ఎస్‌కు బీ పార్టీ కాంగ్రెస్. మైనంపల్లి హన్మంత రావ్ తన కొడుకుతో వస్తే ఇద్దరిని గెలిపిస్తా." అని కేఏ పాల్ అన్నారు.

## డోలాయమానంలోనే షర్మిల!



వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిక ఇంకా అనిశ్చితిలోనే కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సమావేశాలు సెప్టెంబర్ 16, 17 తేదీల్లో పూర్తయ్యాయి. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిక ఇంకా అనిశ్చితిలోనే కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సమావేశాలు సెప్టెంబర్ 16, 17 తేదీల్లో పూర్తయ్యాయి. తుక్కుగూడలో ఆ పార్టీ భారీ బహిరంగ సభను సైతం నిర్వహించింది. ఈ క్రమంలోనే షర్మిల కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని గతంలోనే వార్తలు వచ్చాయి. అయితే ఇంతవరకు అతీగతీ లేదు. మరోవైపు బీఆర్ఎస్, బీజేపీ నేతలు పలువురు కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా చేరారు. వీరిలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, యన్నం శ్రీనివాసరెడ్డి, నల్గొండ జిల్లా నేత జిట్టా బాలకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు. ఢిల్లీ టూర్ ఆయాసమేనా...లోకేష్ ఏం చేస్తారో...? ఇటీవల మరణించిన విప్లవ వీరుడు గద్దర్ కుటుంబ సభ్యులతోనూ సోనియా గాంధీ సమావేశమయ్యారు. మరోవైపు పార్టీ విలీనం కోసమంటూ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలని కలిసి వచ్చారు.. షర్మిల. ఈ క్రమంలో ఆమె ఇప్పటికే పార్టీలో చేరి ఉండాలి. అయితే చేరలేదు. తాజాగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను షర్మిల కలిసి వచ్చారు. ఆయన ద్వారా కాంగ్రెస్ లో చేరికకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని వార్తలు వచ్చాయి. %ూశ్రీంశీ =ఘుఎ% - ఇక మహిళా రాజ్యం...రాజకీయ విప్లవమే ...! అయితే షర్మిల చేరికకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అంగీకరించడం లేదని టాక్ నడుస్తోంది. ఆమె సేవలను తెలంగాణలో కాకుండా ఆంధ్రప్రదేశ్ లో వినియోగించుకోవాలని పార్టీ అధిష్టానానికి సూచించినట్టు తెలుస్తోంది. మరోవైపు తెలంగాణలో షర్మిల ఆశిస్తున్న పాలేరు అసెంబ్లీ సీటు కూడా ఆమెకు ఇచ్చే పరిస్థితి లేదని తేలిపోయింది. తాజాగా పార్టీలో చేరిన తుమ్మల నాగేశ్వరరావుకు లేదా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిల్లో ఒకరు పాలేరు నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసే వీలుంది.

# పార్లమెంట్‌లో మహిళ బిల్లుకు మద్దతిస్తాం



**హైదరాబాద్:** పార్లమెంటలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మద్దతు ఇస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. మహిళ బిల్లుకు కేంద్రం అమోదంపై ఆమె నివాసం వద్ద మహిళలతో కలిసి బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తున్నాం. కనీసం ఇప్పుడైనా మోదీ ప్రభుత్వం బిల్లు పెడుతున్నందుకు సంతోషంగా ఉంది. కేంద్రం పారదర్శకంగా ఉండాలి, దీనిని దాయల్సిన అవసరం లేదు. మహిళా బిల్లుపై కేంద్ర మంత్రి వర్గం ఆమోదించినట్లు ప్రసార మాధ్యమాలతో పాటు కేంద్ర మంత్రి ట్వీట్ చేశారు. ఏ బిల్లు పాస్ చేస్తారన్న దానిపై ఇంకా స్పష్టత లేదు. కేంద్ర కేబినెట్ ఒక మంచి నిర్ణయం తీసుకుంది. అధికారంలో సగం కావాలన్న మహిళల కల సాకారం కాబోతుంది. మహిళలందరికీ శుభాకాంక్షలు. ఎప్పుడూ మహిళా బిల్లు పార్లమెంట్‌లో పెట్టిన ఏదో ఒక ప్రతిపక్ష పార్టీ అడ్డుపడుతుంది. ఎలాంటి పరిస్థితుల్లో ఈ బిల్లును కేంద్రం తీసుకువస్తుంది.. విధి విధానాలపైన స్పష్టత ఇవ్వాలి. ప్రభుత్వం వేస్తున్న ముందడుగు అభినందనీయం. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసెంబ్లీలో మహిళలకు 33శాతం రిజర్వేషన్, ఓబీసీ రిజర్వేషన్లపై ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపాం. తొమ్మిదేళ్ల జాప్యం తర్వాత మహిళా బిల్లుపై కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఓబీసీ, మహిళా రిజర్వేషన్లపై ఇటీవల ప్రధాని మోదీకీ లేఖలు రాశారు. కాంగ్రెస్ సీడబ్ల్యూసీ సమావేశాల్లో మహిళా బిల్లుపై రిజల్యూషన్ పాస్ చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కాగా.. దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీలో.. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రేపు (మంగళవారం) మధ్యాహ్నం కొత్త పార్లమెంట్ భవనంలో ప్రారంభం కాబోయే సమావేశాల్లో.. ఈ తొలి బిల్లుని ప్రవేశపెట్టనున్నారు. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొందితే.. పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 రిజర్వేషన్ కల్పించడానికి వీలవుతుంది. దీంతో పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న మరికొన్ని బిల్లులకు సైతం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సమాచారం.

## కాంగ్రెస్ అర్ధ శతాబ్దపు పాలనంతా దోఖాలమయమే...



**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీపై మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీ కీలుబొమ్మలు కుర్చీఎక్కితే ఆత్మగౌరవాన్ని అంగట్లో తాకట్టు పెట్టడం గ్యారెంటీ అంటూ వ్యాఖ్యలు చేశారు. స్కాముల పార్టీకి స్వాగతం చెబ్తే స్కీములన్ని ఎత్తేయడం గ్యారెంటీ అని మంత్రి అన్నారు. ట్వీట్టర్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. "మోసం..వంచన.. ద్రోహం.. దోఖాలమయం కాంగ్రెస్ అర్ధ శతాబ్దపు పాలనంతా..! ఇది..మీ కపట కథలు..కంత్రీ గోత్రాలు బాగా తెలిసిన తెలివైన తెలంగాణ గడ్డ..! కల్లబొల్లి గ్యారెంటీలు చెల్లవ్ ఇక్కడ..! రాబందుల రాజ్యమొస్తే రైతుబంధు రద్దవడం గ్యారెంటీ..! కాలకేయుల కాలం వస్తే కరెంట్ కోతలు..కటిక చీకట్లు గ్యారెంటీ..! మూడు రంగుల ఊసరవెల్లిని నమ్మితే మూడు గంటల కరెంటే గతి..ఉచిత విద్యుత్ ఊడగొట్టడం గ్యారెంటీ..! దగాకోరుల పాలనొస్తే ధరణి రక్షణ ఎగిరిపోవడం గ్యారెంటీ..! బకాసురులు గద్దెనెక్కితే రైతుబీమా..ధీమా గల్లంతవ్వడం గ్యారెంటీ..! సమర్థతలేని సన్నాసులకు ఓటేస్తే సకల రంగాల్లో సంక్షోభం గ్యారెంటీ..! ఢిల్లీ కీలుబొమ్మలు కుర్చీఎక్కితే ఆత్మగౌరవాన్ని అంగట్లో తాకట్టు పెట్టడం గ్యారెంటీ..! దొంగల చేతికి తాళాలు ఇస్తే సంపదనంతా స్వాహా చేయడం గ్యారెంటీ..! భస్మాసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకుంటే బూడిద మిగలడం గ్యారెంటీ...! స్కాముల పార్టీకి స్వాగతం చెబ్తే స్కీములన్ని ఎత్తేయడం గ్యారెంటీ..! కర్షకుడి కష్టం తెలియనోళ్లకు సీటిస్తే అన్నదాత ఆగమైపోవడం గ్యారెంటీ..! పరిపాలన చేతగాని..చేవలేనివాళ్లకు పగ్గాలిస్తే పల్లెపల్లెనా మళ్లీ పల్లేర్లు మొలవడం గ్యారెంటీ..! పనికిమాలిన వాళ్లు పవర్‌లోకి వస్తే పరిశ్రమలు పారిపోవడం గ్యారెంటీ..! బుద్ధికుశలత లేనోళ్లకు చోటిస్తే భూముల ధరలు పడిపోవడం గ్యారెంటీ..! విషయం..విజ్ఞానం లేనోళ్లను విశ్వసిస్తే వికాసం మాయమై వినాశనం గ్యారెంటీ..! థర్డ్ గ్రేడ్ నాలాయక్స్ ను నమ్ముకుంటే ప్రథమ స్థానంలో వున్న స్టేట్ అధమస్థాయికిపోవడం గ్యారెంటీ..! ఆర్థికశాస్త్రం తెలియని అరాచకులకు అవకాశం ఇస్తే ఎకానమీ ఏట్లో గలవడం గ్యారెంటీ..! జోకర్లకు..బ్రోకర్లకు పీఠం ఇస్తేపరువు ప్రతిష్ఠలు గంగలో కలవడం గ్యారెంటీ..!

## సోనియావి బూటకపు మాటలు: మంత్రి సత్యవతి



**హైదరాబాద్:** అధికారం కోసమే కాంగ్రెస్ హామీలు గుప్పిస్తోందని మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. కాంగ్రెస్ విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు సాధ్యం కానివని, వారి ఉచిత హామీలను ప్రజలు నమ్మబోరని ఆదివారం ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. గతంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని, రూ.లక్ష రుణమాఫీ చేస్తామన్న బీఆర్ఎసనే తెలంగాణ ఓటర్లు గెలిపించారన్నారు. కాంగ్రెస్ అ?ధికారంలో ఉన్న రాష్ట్రాంలో ఈ గ్యారెంటీలను అమలు చేస్తున్నారా..? సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కాగా, అసలే గ్యారెంటీలేని కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని.. ఆ పార్టీ సీఎం అభ్యర్థిని ఢిల్లీ నాయకులు ప్రకటిస్తే.. ఇక్కడి నేతలు సమర్థించే గ్యారంటీ లేదని తెలంగాణ రెడ్కో ఛైర్మన్ సతీషరెడ్డి విమర్శించారు. కర్ణాటకలో ఇలాంటి హామీలే ఇచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, ఇక్కడా అధికారం కోసం సాధ్యం కాని హామీలిస్తోందన్నారు.



### ఖైరతాబాద్ మహాగణపతి దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

**హైదరాబాద్:** ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ కట్టారు. వినాయక చవితి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుంచే భక్తుల తాకిడి అధికంగా ఉంది. కళాకారుల ఆటపాటలతో ఖైరతాబాద్ సందడిగా మారింది. ఈ ఒక్క రోజే లక్ష మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉంది. మరోవైపు ఖైరతాబాద్ గణేష్‌కు పద్మశాలి సంఘం 125 అడుగుల కండువాను సమర్పించింది.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 19, సెప్టెంబరు, 2023

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ విప్



**హనుమకొండ (వాయిస్ టు డే):** వడ్డేపల్లి లోని తన నివాసంలో, బాలసముద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మరియు హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రతిష్టించిన మట్టి గణపతులకు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ .. నాయకత్వంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని గణనాథున్ని ప్రార్థించిన చీఫ్ విప్.. గణాలకు అధిపతి అయిన ప్రథమ దేవుడు వినాయకుడిని పూజించే వినాయక చవితి పర్వదినం హిందువులకు ఎంతో పవిత్రమైనదని అన్నారు. 'వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ... నిర్విఘ్నం కురుమేదేవ సర్వేకార్యేషు సర్వదా...' అంటూ శుభం కలుగాలని ఏకదంతుణ్ణి భక్తులు ఆరాధిస్తారని తెలిపారు. విఘ్నాలు తొలగించే ఆది దేవుడైన వినాయకుని వేడుకలను ఎప్పటిలాగే సహృద్భావ వాతావరణంలో ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని చీఫ్ విప్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలని, గణనాథుడి కృపాకటాక్షాలతో కెసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. అందరూ సుభిక్షంగా ఉండాలని గణనాథున్ని ప్రార్థించి,రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని అనుగ్రహం మన అందరిపై ఉండాలి: బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్



**కోదాడ/నడిగూడెం, సెప్టెంబర్ 18(వాయిస్ టుడే ప్రతినిధి):** అన్ని విఘ్నలు తొలగి అన్ని కార్యాలు సిద్ధించాలని ఆ గణనాథుణ్ణి బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్ ప్రార్థించారు.సోమవారం మండలం లోని రామాపురం గ్రామంలోని న్యూ ఫ్రెండ్స్ యూత్ సభ్యులకు గణేష్ విగ్రహం పంపిణి చేసి వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అన్నీ శు భాలకు,కార్యాలకు ఆరంభ సూచికైన ఆరాధ్య దైవమైన గణనాధుడి దీవెనలతో పాడి పంటలు,ప్రకృతి మరింత అభివృద్ధి జరగాలని ఆయన అన్నారు. రాబోయే కాలంలో సకల విఘ్నాలు తొలగి సుఖ, సంతోషాలతో, అష్టఐశ్వర్యాలు ,ఆయురారోగ్యాలతో ప్రజలందరూ విలసిల్లాలని ఆ గణనాధుడిని మనస్పూర్తిగా కోరుకుంటున్నాని ఆయన అన్నారు.ప్రజలందరి విఘ్ననాలు తోలగాలని ఆయన కోరుకున్నారు.ఆ విఘ్నేశ్వరుని దీవెనతో మనం చేసే కార్యాలు నిర్విఘ్నంగా సాగాలి ఆయన ఆకాంక్షించారు.ప్రకృతి ని దేవుని రూపంలో పూజించే గొప్ప పండగ అని,గణపతినే పూజించాలి, ప్రకృతి సిద్దమైనటువంటి పత్రులు, పూ లదండలతో పూజిద్దాం.మన అందరి పై విగ్నేశ్వరుని అనుగ్రహము ఉండాలని ఆయన కోరుకున్నారు. ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని అని సూచించారు. అనంతరం అంజి యాదవ్ ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య మృతి పార్టీకి తీరని లోటు



**కోదాడ /నడిగూడెం: సెప్టెంబర్ 18(వాయిస్ టుడే ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం వేణుగోపాలపురం కు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, కొల్లు లక్ష్మయ్య పార్థివ దేహానికి పసుపు జెండా కప్పి, పూలదండలు వేసి, లక్ష్మయ్య కి జోహార్లు అని నినదిస్తూ శ్రద్ధాంజలి ఘటించిన ఉన్నం హనుమంతరావు, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, కొల్లు శత్రయ్య, కొల్లు రామ్మోహన్ ప్రసాద్ లతో కొల్లు వెంకటేశ్వరరావు.

## కామ్రేడ్ బిక్షారెడ్డి ఆశయాలను సాధిస్తాం




**కోదాడ /నడిగూడెం :సెప్టెంబర్ 18(వాయిస్ టుడే ప్రతినిధి):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే వ్యక్తి కామ్రేడ్ రణబోతు బిక్షారెడ్డి అని సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్ అన్నారు. సోమవారం కరివిరాల గ్రామంలో మాజీ గ్రామశాఖ కార్యదర్శి, మాజీ కోపరేటివ్ బ్యాంక్ సభ్యులు కామ్రేడ్ రణబోతు బిక్షారెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ చేసే పోరాటాలల్లో క్రియాశీలకంగా పనిచేసేవారన్నారు.సిపిఎం పార్టీ అనుబంధ కార్మిక సంఘాన్ని నిర్మాణం చేయడంలో ప్రముఖ భాధ్యత వహించారని, వారి ఆశయ సాధన కోసం యువతీ యువకులను ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కేసగాని భద్రయ్య పార్టీ సభ్యులు సతీష్ రెడ్డి, సర్దార్, మహమ్మద్, పద్మ రాధిక,జస్మిక తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజానీకానికి వినాయక చవితి శుభాకాంక్షలు

### విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుని అనుగ్రహం మన అందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ ,సెప్టెంబర్ 18(వాయిస్ టుడే ప్రతినిధి):** అన్ని విఘ్నలు తొలగి అన్ని కార్యాలు సిద్ధించాలని ఆ గణనాథుణ్ణి కోదాడ అభివృద్ధి ప్రధాత,శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ప్రార్థించారు. సోమవారం వినాయక చవితిని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని విజయ గణపతి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద శ్రీ గణపతి నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అన్నీ శుభాలకు, కార్యాలకు ఆరంభ సూచికైన ఆరాధ్య దైవమైన గణనాధుడి దీవెనలతో పాడి పంటలు,ప్రకృతి మరింత అభివృద్ధి , శు భకారంగా ఉండాలని ఆయన అన్నారు. రాబోయే కాలంలో సకల విఘ్నాలు తొలగి సుఖ, సంతోషాలతో, అష్టఐశ్వర్యా లతో, ఆయురారోగ్యాలతో ప్రజలందరూ విలసిల్లాలని ఆ గణనాధుడిని మనస్పూర్తిగా కోరుకుంటున్నాని ఆయన అన్నారు.ప్రజలందరి విఘ్ననాలు తోలగాలని ఆయన కోరుకున్నారు.ఆ విఘ్నేశ్వరుని దీవెనతో మనం చేసే కార్యాలు నిర్విఘ్నంగా సాగాలి ఆయన ఆకాంక్షించారు.ప్రకృతి ని దేవుని రూపంలో పూజించే గొప్ప పండగ అని,గణపతినే పూజించాలి, ప్రకృతి సిద్దమైనటువంటి పత్రులు, పూలదండలతో పూజిద్దాం.మన అందరి పై విగ్నేశ్వరుని అనుగ్రహము ఉండాలని ఆయన కోరుకున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని అని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, ఒంటిపులి శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, గ్రంధాలయ చైర్మన్ రహీం, నాయకులు గోపాల్, గోపురం ఉపేందర్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







## తూప్రాన్ మున్సిపాలిటీ నడీఓడ్డున్న అతిపెద్ద వినాయకుడి విగ్రహం

### దర్శనానికి వస్తున్న ప్రముఖులు, భక్తులు

**మెదక్ తూప్రాన్ సెప్టెంబర్ 17 వాయిస్ టుడే ప్రతినిధి:** మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపాలిటీలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో వినాయక మండపాలలో వినాయక విగ్రహాలను పూజించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం తూప్రాన్ మున్సిపాలిటీ నడి ఒడ్డున గాంధీ యూత్ ఆధ్వర్యంలో అతి పెద్ద వినాయక విగ్రహంను వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రతిష్టించారు.మున్సిపాలిటీలోనే చూడ చక్కని అతిపెద్ద వినాయకుడి విగ్రహం నవరాత్రుల సందర్భంగా పండితుల సమక్షంలో ప్రతిష్టించి తొలి రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిలోనే అతిపెద్ద వినాయకుడు కావడంతో బారులు తీరుతున్న జనం వచ్చినవారికి మర్యాదపూర్వకంగా స్వామి దర్శనం చేపిస్తు తీర్థప్రసాదాలు అందజేశారు. చూపరులను ఆకర్షిస్తున్న తూప్రాన్ గ్రామ మద్యన వెలసిన అతి పెద్ద వినాయక విగ్రహం. గాంధ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున మహిళలు, భక్తిశ్రద్ధలతో భక్తి బావలతో పూజా కార్యక్రమంలో పాల్గొని భజనలు కీర్తనలు భక్తితో పూజించారు. స్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశాస్తున్న గాంధీ యూత్ సభ్యులు.ఈ పూజ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోహినికుంట గ్రామంలో రైతు బంధు

**అధ్యక్షులు కల్వకుంట్లగోపాల్ రావు .. గ్రామంలో ఉన్న వృద్ధులకు పనులు బిస్కెట్**



**ముస్తాబాద్ సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామం మోయనుకుంటలో ప్రతీ రోజు సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు రోజు చాయ్ లు బిస్కెట్స్ ఇవ్వడంజరుగుతుంది.వినాయక చవితి పండుగ సందర్భంగా మోహినికుంట వాస్తవ్యులు పెద్దలు రాజాం రాజేశం యాదవ్ .తమ మంచి మనస్సు తో ఈరోజు వృద్ధులకు సెమియా (స్వీట్) వడ్డించాడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ రావు .గ్రామశాఖఅధ్యక్షుడునరాయనోజుసతీష్ .కరోబర్ఏనుగువేణుగోపాల్రావు.జంపెల్లిఅంజయ్య .పానటిశ్రీనివాస్ . గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుఇట్టి కార్యక్రమన్ని స్థాపించిన రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు సేవా దృప్పతాన్ని గుర్తు చేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్న గ్రామ పెద్దలు వృద్ధులు గ్రామస్తులుసర్పంచ్ కల్వకుంట్ల వనజ గోపాల్ రావు . గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా వినాయక చవితి పండుగ వేడుకలు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 18. (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో వినాయక చవితి పండుగ.సందర్భంగా విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించి ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్ని ఆ భగవంతుని కోరుకుంటూ.గ్రామాలు మరియు మండలంలోని నాయకులు,ప్రజలు, ప్రజా ప్రతినిధులు,యువకులు, విద్యార్థులు,తదితరులు కోరుతున్నారు. వినాయక పండుగలో. అందరూ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి మహాసభలకు తరలి వెళ్లిన బుడగ జంగాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి భారీగా తరలిన నాయకులు**

**ముస్తాబాద్ సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి):** హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయి మహాసభలు విజయవంతం చేయడానికి రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల నుండి భారీగా తరలి వెళ్లిన బుడగజంగాల నాయకులు . రాబోయే ఎన్నికలలో చట్ట సభలలో అడుగుపెట్టడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బుడగ జంగాలు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కడమంచి రవి, నాయకులు శ్రీనివాస్, రాజేష్, సాయిలు, యాదగిరి,బద్రి, దుర్గయ్య ,దేవేందర్,శేఖర్, మల్లయ్య ,నరేష్,తిరుపతి, రాజు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అనుమతి లేని డిజె సౌండ్స్‌పై చర్యలు

### సిరిసిల్ల డిఎస్పీ ఉదేయ్ రెడ్డి



**ముస్తాబాద్ సెప్టెంబర్. 18 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న. సిరిసిల్ల. జిల్లా గణేష్ చతుర్దశి సందర్భంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల వద్ద కానీ నిమార్జనం రోజున కానీ అనుమతులు లేకుండా డిజె లు పెడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పీ ఉదేయ్ రెడ్డి తెలిపారు.ఈ రోజు ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిజే యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ మాట్లాడుతూ.ఎటువంటి అనుమతి లేకుండా డిజె లు ఉపయోగిస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.పోలీస్ వారి సూచనలు అతిక్ర మించి ఎవరైనా డిజె లు పెడితే అట్టి డిజె లను సీజ్ చేసి కేసులు నమోదు చేయటం జరుగుతుంది అని వినాయక చవితి దృష్టిలో ఉంచుకొని అనుమతి లేకుండా డిజె పెట్టవ ద్దని హెచ్చరించారు. డిఎస్పీ .వెంట రూరల్ సి.ఐ సదన్ కుమార్,ఎస్.ఐ శేఖర్ ఉన్నారు.

## దుబ్బాకలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేందుకు కేసీఆర్ మనసు మారాలని వినాయకునికి వినతిపత్రం సమర్పించిన అంగన్వాడి కార్యకర్తలు



**దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 18:** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో అంగన్వాడి కార్యకర్తలు వినాయక విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు వినాయక చవితి సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మనసు మారారని అంగన్వాడీల పరిష్కరించేందుకు వినాయకడు ఆశీస్సులు తెలపాలని వారు కోరుకుంటున్నట్లు చెప్పారు అంగన్వాడి కార్యకర్తలు గత ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుకున్నారు.

# కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తక్షణమే ఆరు పథకాలు అమలు పరుస్తాం

## టీపీసీసీ సభ్యులు గొట్టిముకల వెంగళ్ రావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 18(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో ఏఐసీ అదేశలమేరకు 114 కెపిహెచ్బి డివిజన్ లో ఫేస్ నెం. 1 గాంధీ విగ్రహం వద్ద సోమవారం ముఖ్య అతదిదులుగా రాజ్య సభ మెంబెర్ పీఎల్ పునియా, టీపీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ చారకొండ వెంకటేష్ గాంధీ విగ్రహానికి పూలమాలాలు వేసి సోనియా గాంధీ విడుదల చేసిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు గొట్టిముకల వెంగళ్ రావు టీపీసీసీ సభ్యులు సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడ విజయాబేరి సభలో విడుదల చేసిన హామీలను వారు వివరించారు.

కర్ణాటక ఎన్నికల ముందు ఆ రాష్ట్రానికి 5 హామీలు ప్రకటించి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అక్కడ అమలు చేసిందని, తెలంగాణకు ఇప్పుడు 6 హామీలు ప్రకటించి కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తర్వాత 6 హామీలు వెంటనే అమలు చేసిందన్నారు. తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియనిర్వహించిన బహిరంగ సభలో ఇచ్చిన



6 హామీలు ఇవే..

1. మహాలక్ష్మి పథకం, 2. గ్రుహ జ్యోతి పథకం, 3. రైతు భరోసా పథకం, 4. ఇందిరమ్మ ఇల్లు పథకం, 5. యువ వికాస పథకం, 6. చేయూత పెన్షన్ పథకం వివరణాత్మకంగా

**1)మహాలక్ష్మి** : గృహలక్ష్మి పథకం కింద తెలంగాణలోని మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తారని, అలాగే, ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని, ప్రకటించారు.అదేవిదంగా

**2)గృహజ్యోతి:** గృహ జ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి నెలకు రూ.200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా అందిస్తామని, రాష్ట్రంలోని పేద మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు.

**3)రైతు భరోసా:** రైతు భరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15,000 లు, కౌలు రైతుకు కూడా అంతే ఇస్తూ రైతు కూలీలకు అందజేస్తారు.

**4). ఇందిరమ్మ ఇల్లు:** ఇందిరమ్మ ఇంటి పథకం కింద గృహ నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు.

**5).యువ వికాసం:** యువ వికాస పథకం కింద విద్యార్థులకు రూ.5 లక్షలతో విద్యా భరోసా కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు.

**6). చేయూత పెన్షన్ :** చేయూత పెన్షన్ పథకం కింద వృద్దులకు అందరికి నెలకు రూ.4000 పెన్షన్ అందజేస్తామని కాంగ్రెస్ అధినాయకత్వం ప్రకటించింది.



## ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మట్టి గణపతుల పంపిణీ

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి, భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు భారస పార్టీ యువజన నాయకులు కొప్పుల హారిదిప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో 1000 ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి భారస పార్టీ రాష్ట్ర నాయకుడు, ఉస్మానియా యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ వీరమల్ల రామ్ నర్సింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను తమ వంతుగా సంప్రదాయల పరిరక్షణ తో పాటు సామాజిక బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు, పర్యావరణనికి ఏ మాత్రం హాని చేయని మట్టి గణపతిలను పూజించలని, పండగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు, అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిపల పల్లి మహేష్, గట్టి వంశికృష్ణ, పెద్దపురం సాయి కిరణ్, భూక్యా రాజు, రవినుతాల సాయి కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తరపున మహాగణపతికి పట్టు వస్త్రాలు, తొలి పూజలు....



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఖైరతాబాద్ బడా గణేష్ తొలి పూజలు అందుకున్నాడు, సోమవారం రోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్యరాజన్, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు దానం నాగేందర్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున గణనాధునికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అలాగే ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని లంబోదరుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గజ్జల నాగేష్, బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ విజయా రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఆరు గ్యారెంటీల ప్రచారంతో పాదయాత్ర: ఆదం సంతోష్ కుమార్



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏఐసీసీ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన, పాదయాత్రలో ఏఐసీసీ ప్రెసిడెంట్ సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలను, కర్ణాటక మంత్రి సి డబ్ల్యు సి మెంబర్ అయిన కె.జె జార్జ్, తో కలిసి ఆదాం సంతోష్ కుమార్, డిసిసి ప్రెసిడెంట్ అనిల్ కుమార్, ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదాం ఉమాదేవి, ఎన్ ఎస్ యు ఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆదాం సృజన్, అనిల్ కుమార్, జయరాజ్, లడ్డు, సతీష్, కిరణ్, అబ్బు మగ్దూం బాబు భిన్న, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా గణపతి సేవలో ఫతేనగర్ కార్పొరేటర్ ప్రత్యేక పూజలు



కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 18(వాయిస్ టుడే) మూసాపేట సర్కిల్ ఫతేనగర్ కార్పొరేటర్ ఇంట్లో సోమవారం వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దంపతులు కుటుంబ సమేతంగా వినాయక చవితి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా మట్టి వినాయక గణపతిని అలంకరించి పండితులు చెప్పిన మంత్రాలను జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. సకల విఘ్నాలు తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు.



చంద్రబాబు నాయుడు అరెస్ట్ నేపథ్యంలో వినాయక చవితి సందర్బంగా ఈ రోజు వారి కుటుంబ పెద్ద నారా చంద్రబాబు నాయుడుకి మంచి జరగాలి అని కేపీహెచ్ బి రామాలయం టెంపుల్ లో గోత్రనామాలతో ప్రతేక పూజలు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుయువత స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్. కె. చౌదరి మరియు శివ చౌదరి, సాయి, అట్లూరి యస్వంత్, సురేష్, గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

- కూకట్పల్లి , (వాయిస్ టుడే)

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జనసేన నాయకులు




కూకట్ పల్లి, సెప్టెంబర్ 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సోమవారం కెపిహెచ్బి కాలనీ థర్డ్ ఫేస్ రమ్యా గ్రౌండ్స్ వద్ద మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు తుమ్మల మోహన్ కుమార్ ,కొల్లా శంకర్, మరియు 114 డివిజన్ జనరల్ సెక్రెటరీ అంజి, మరియు జనసేన నాయకులు కిరణ్ , చంటి , దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పార్లమెంటు సభ్యుడు రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి, సెప్టెంబర్ 18(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రం పరిధిలోని చేవెళ్ళ నియోజకవర్గ పార్లమెంటు సభ్యులు రంజిత్ రెడ్డి జన్మదినం శుభసందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చేవెళ్ల క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రంజిత్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, మోజెస్, సంతోష్ బిరాదర్, సతీష్, సాయిగౌడ్, మధులత, షేక్ బిబి, నస్రీన్, ప్రీతి, తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక పూజలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

పిర్జాదిగూడ,సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): వినాయక చవితి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడిని మేయర్ జక్క వెంకట్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించికొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. అనంతరం నగర ప్రజలందరికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాధించాలని విగ్నేశ్వరుణ్ణి ప్రార్దించారు.తధనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో వినాయక మండపాలను సందర్శించి పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ కార్పొరేటర్లు, కో -ఆప్షన్స్ సభ్యులు, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని ఉత్సవాల పూజలో పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

పిర్జాదిగూడ,సెప్టెంబర్18( వాయిస్ టుడే) : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ జేసీబీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టపించిన గణపతిని స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, సందర్శించి గణనాధుని పూజలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో సుధాకర్, తిరుమలేష్, యాదగిరి, నగేష్, నర్సింహ, గంగాధర్, రవి, సందీప్, రంజిత్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని పూజలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

బోడుప్పల్,సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) : బోడుప్పల్ నగరపాలక సంస్థ 5వ డివిజన్ పరిధిలో NIN కాలనీ శ్రీ వెంకటేశ్వర శివాంజనేయ స్వామి దేవాలయ కమిటీ మరియు గంగాపుత్రవారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని పూజలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, మరియు 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంతి - కిశోర్ గౌడ్. ఈ పూజలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం పద్మా రెడ్డి మాట్లాడుతు కమిటీ సభ్యులకు కాలనీవాసులకు, భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియపరచారు. మరియు గణనాథుని ఆశీర్వాదం ఎల్లవేళలా ప్రతి ఒక్కరికి కలగాలని కోరుకున్నానని చెప్పడం జరిగింది.

## లబ్ధిదారులకు సి.ఎం రిలీఫ్ ఫండ్





బోడుప్పల్,సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) : ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా బరోసా అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పలిటి వరమని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 24 డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రామా వెంకటేశ్ యాదవ్ అన్నారు. సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.24000/-చెక్కు 24 డివిజన్ ఇంద్రానగర్ కు చెందిన లబ్ధిదారులు సిహెచ్ గండమ్మ, భర్త నర్సింహా కు కార్పొరేటర్ చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న తనకు ఆస్పత్రి ఖర్చు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రి మల్లారెడ్డి కి కార్పొరేటర్, గుర్రాల రమ వెంకటేష్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పీర్జాదిగూడ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

### కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్

పీర్జాదిగూడ, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): సకల విఘ్నాలు తొలిగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పిర్జాదిగూడ ఐదవ డివిజన్ కార్పొరేటర్ బోడిగే స్వాతి కృష్ణ గౌడ్ తదుపరి (BSKG) ఆఫీస్‌లో ఘనంగా విగ్నేశ్వరుని పూజ కుటుంబ సమేతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో (BSKG) యువసేన, డివిజన్ నాయకులు, పుర ప్రముఖులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం

హైదరాబాద్
మంగళవారం, 19 సెప్టెంబరు, 2023

# గణేషుని ఆశీర్వాదంతో ప్రజలంతా బాగుండాలి...

## ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా వినాయకచవితి వేడుకలు...

వరంగల్ జిల్లా బ్యూరో (వాయిస్ టుడే): ఆ విఘ్ననాదుని ఆశీర్వాదంతో ప్రజలంతా బాగుండాలని ఆ గణేషుడిని వేడుకున్నట్టు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు..ఈ రోజు వినాయక చవితి సందర్భంగా శివనగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో కుటుంబసమేతంగా వినాయకున్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..తన సతీమణి వాణి,కుమారులు లోకేష్ పటేల్,మన్ ప్రీత్ పటేల్,మరియు కార్యాలయం సిబ్బంది నడుమ ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ... ఆ వినాయకుని ఆశీర్వాదంతో రాష్ట్రం, నియోజకవర్గం అద్భుతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.. ఆ గణేషుని ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో,మంత్రి కే.టీఆర్ నేతృత్వంలో రాష్ట్రం నియోజకవర్గం మరింత ప్రగతిలో వేగంగా ముందుకు సాగాలని,ప్రజలంతా భక్తి శ్రద్దలతో గణేషుని పూజించాలని,సంబరంగా నవరాత్రులు జరుపుకోవాలన్నారు.ప్రజలందరికి ఎమ్మెల్యే వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు...





## విఘ్నేశ్వరునికి కుటుంబ సమేతంగా బాలానగర్ కార్పొరేటర్ ప్రత్యేక పూజలు..

కూకట్పల్లి: సెప్టెంబర్ 18(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ కార్పొరేటర్ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా వినాయక చవితి పూజలో పాల్గొని, శాస్త్రోక్తంగా మట్టి వినాయక గణపతిని అలంకరించి మంత్రాలు జపిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వినాయకుడిని వేడుకున్నట్లు, సకల విఘ్నాలు తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు.



## వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న మహారాష్ట్ర మాజీ గవర్నర్

కూకట్‌పల్లి: సెప్టెంబర్ 18(వాయిస్ టుడే) గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, కూకట్ పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద శ్రీ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, వినాయక మండపం వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్ రావు ,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంత్ రావు, మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, సీనియర్ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, గున్నాల వినోద్ కుమార్,శంకర్ రెడ్డి,జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు,కమిటీ సభ్యులు నాయినేని సూర్య ప్రకాష్ రావు,సి.హెచ్ సూర్య రావు,జి.వెంకట్ రావు,సి.హెచ్.నర్సింగ్ రావు, జలేందర్ రావు,వెంకట్ స్వామి, యంజాల పద్మయ్య,నాయినేని పవన్ కుమార్ పాల్గొన్నారు.



## గణపతి పూజలో పాల్గొన్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ కీర్తి రెడ్డి

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 18( వాయిస్ టుడే): బోరబండ డివిజన్ భగత్ సింగ్ యూత్ అద్వర్యంలో మట్టి గణేష్ ని ప్రతిష్టించడం మొదటి రోజు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ కీర్తి రెడ్డి ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన యూత్ సభ్యులు కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. తెలియజేశారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ రాజ్యసభ సభ్యులు అజారుద్దీన్ తెలిపారు.



## ఎర్రగడ్డ డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించిన మాజీ ఎంపీ అజారుద్దీన్

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 18( వాయిస్ టుడే ) విజయభేరి సభలో ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటి వెళ్లి వివరించారు.. విజయభేరి సభలో కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో అందజేయబోతున్న పథకాలను ప్రభుత్వం ఏర్పాటు కాగానే అమలు పరుస్తామన్నారు. రోజుకో పథకం పేరుతో ప్రజలను మోసం చేసే అలవాటు కాంగ్రెస్ పార్టీకి లేదని ఆయన అన్నారు. గతంలో కూడా ప్రజలకు ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో రకాల పథకాలను తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కర్ణాటకలో హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరగగానే అమలుపరిచిన విధంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ చైర్మన్ సుల్తాన్ ఇబ్రహీం శ్రీనివాస్ యాదవ్ మోసిన్ కిరణ్ యాదవ్ జ్ఞానేశ్వర్ నాగరాజ్ కేశవులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## గణపతి పూజలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ వెంగల్ రావు నగర్ లోని వినాయక మండపాన్ని దర్శించుకొని పూజలు చేసారు.ఈ పూజలో గణేష్ ఉత్సవ కమెటీ నర్సింగరావు ,కోడే సాంబశివరావు అంబటి రామకృష్ణ,వేణు,శ్యామ్ రావు,కిట్టు, డా.అఫ్తాబ్ ,సురేష్ ముదిరాజ్ , సత్యనారాయణ, పవన్ ,పూజారి బాలరాజ్,విజయ్ సింగ్,కాలనీ వాసులు మరియు బి ఆర్ ఎస్ నాయకులు ,భక్తులు , పాల్గొనారు.



## ఖని కళాకారుడు అక్కినేని పురస్కారం...!

పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్ 18 వాయిస్ టుడే : గోదావరిఖనికి చెందిన ప్రముఖ కళాకారుడు సంకె రాజేష్ అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కారాన్ని అందుకున్నాడు. అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఈనెల 17న హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రముఖ సినీ నటుడు, పద్మవిభూషణ్, నటసమ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకల్లో ప్రఖ్యాత చలనచిత్ర నటులు, నిర్మాత మురళీమోహన్, నాగేశ్వరావు మనవడు సినీ హీరో సుశాంత్, అక్కినేని కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ అధ్యక్షులు మురళి తదితరులు రాజేష్ ను ఘనంగా సన్మానించి, పురస్కారాన్ని అందజేసారు. వృత్తిరీత్యా హైదరాబాద్ లో ఉంటున్న రాజేష్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమీ సభ్యులుగా, నృత్యాంజలి బాధ్యులుగా, తార ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులుగా దాదాపు నాలుగు దశాబ్దాలుగా సాంస్కృతిక, కళా రంగానికి అందిస్తున్న సేవలకుగాను ఈ పురస్కారాన్ని అందజేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. కాగా రాజేష్ అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కారాన్ని అందుకోవడం పట్ల స్థానిక కళాకారులు, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలుతుంది...!

### సీడబ్ల్యూసీ సభ్యురాలు ఆల్కలాంబ



గోదావరిఖని, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీడబ్ల్యుసీ సభ్యురాలు అల్కలాంబ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ యుద్ధభేరి లో ప్రకటించిన పథకాలు తెలంగాణ సర్కార్ ను కుప్పకూలుస్తాయని అన్నారు. దేశంలో ప్రధాని, రాష్ట్రంలో కేసిఆర్ ను ప్రజలు నమ్మి అధికారం ఇస్తే పరిపాలన వ్యవస్థను బ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ కి అనుకూలంగా సీఎం కేసీఆర్ వ్యవహరించే క్రమంలో మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్ లతో సమావేశాలు నిర్వహిస్తే వాటిని వారు తిప్పి కొట్టారని గుర్తు చేశారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజీవ్ కలలు గన్న మహిళ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఎస్సి,బీసీ,మహిళా, మైనారిటీ, యూవజన, కాంగ్రెస్,ఎన్.ఎస్. యూ.ఐ., షోషల్ మీడియా కోఆర్డినేటర్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ & బిజేపి పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి

వర్ధన్నపేట: హసన్ పర్తి మండలం లోని దేవన్నపేట గ్రామం నుండి వివిధ పార్టీల నుండి 50 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ ఎమ్మెల్యే గారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది... జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక , ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ..!

### డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు

గోదావరిఖని., సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు అన్నారు. సోమవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో ఎమ్మెల్యే చందర్ ఆదేశాల మేరకు విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మట్టి వినాయకులు ప్రకృతికి ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ప్రజలందరూ భక్తి భావంతో వినాయకుని పూజించి, ఆయన కృపకు పాత్రులు కావాలని సూచించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే చందర్ ను రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ మద్దతు పలికి, అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, నాయకులు దొమ్మేటి వాసు, దాసరి శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, ఇనుగాల వేణు వెంకటరెడ్డి, కోడి రామకష్ణ, విజయమ్మ ఫౌండేషన్ బాధ్యులు ఎడెల్లి శ్యామ్, ఎదుల సిద్ధార్థ, గాజె సతీష్, చింటు తదితరులున్నారు.



## వినాయక చవితి సందర్బంగా జట శంకర్ మందిరంలో అన్నదాన కార్యక్రమం

నిర్మల్ జిల్లా. సెప్టెంబర్. 18(వాయిస్ టుడే) ముధోల్ మండల కేంద్రంలో ని ప్రాచీన దేవాలయం అయిన జట శంకర్ మందిరం లో ఈ రోజు భజన మండలి సభ్యులందరు కలిసి వినాయక చవితి సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించి గ్రామ ప్రజల తరపున పెద్దమొత్తంలో అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో. ముధోల్ తాలూకా మున్నూరుకాపు. అధ్యక్షులు. రోల్ల. రమేష్, ఎంపీటీసీ. దేవోజి. భూమేష్, ముధోల్ భజన మండలి సభ్యులు,బిడిసి అధ్యక్షులు. గుంజల. నారాయణ, మేత్రి. సాయినాథ్,గ్రామప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



# సోనియమ్మ ఇచ్చిన 6 గ్యారంటీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## త్రిపుర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ సాహా

## మరో రెండు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుంది : టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



కొత్తగూడెం/సెప్టెంబర్ 18(వాయిస్ టుడే) : కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామపంచాయితీలో టి పిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా త్రిపుర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ సాహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశిష్ కుమార్ సాహా, ఎడవల్లి మాట్లాడుతూ ఆదివారం హైదరాబాద్ తుక్కుగూడ లో జరిగిన విజయభేరి భారీ బహిరంగ సభలో మన ప్రియతమా నాయకురాలు మాజీ ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రజలను ఉద్దేశించి 6 గ్యారంటీ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే అమలు చేస్తోందని తెలిపారు. మన సోనియమ్మ తెలంగాణ బిడ్డల కోసం మహాలక్ష్మి కార్డు మహిళలకు ప్రతి నెల2500 రూపాయలు, 500వందలకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కార్డు ప్రతి ఏటా 15000వేల రూపాయలు కౌలు రైతులకు,12000వేల రూపాయలు వ్యవసాయ కూలీలకు, వరి పంటకు 500 రూ బోనస్, గృహలక్ష్మి కార్డు ప్రతి కుటుంబానికి 200యూనిట్స్ ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు 5లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం కార్డు విద్యార్థులకు 5లక్షల విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత కార్డు 4000వేలు నెలసరి పెన్షన్, 10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తక్షణమే అమలు చేస్తుందని అన్నారు.ఈ ఆరు కార్డులు నియోజకవర్గంలో ప్రతి ఇంటి ఇంటి కి వెళ్లి ప్రజలందరికి తెలియజేయాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, నిత్యం కాంగ్రెస్ కార్యక్రమాలు చేసుకుంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏమి చేస్తుందో వివరించాలన్నారు. ఇప్పుడు ఉన్న బిఆర్ స్ ప్రజా వ్యతిరేక విధానాలను కేవలం మాయ మాటలకే పరిమితం తప్ప ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చాలేదు అనే అంశాలను ప్రజలకు తెలిసేలా చెప్పాలని, మరో రెండు నెలల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందినీ ఆశిష్ కుమార్ సాహా, ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం నియోజకవర్గం బి బ్లాక్ డెలికేట్ రాయల శాంతయ్యా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు జెలిల్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చారి, పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, జేరిన, శనగ లక్ష్మణ్,గడ్డిగుట్ట నరేష్, మలోత్ లక్ష్మణ్, అంజమ్మ, చంద్రకళ, అరకల కర్ణకర్, చాంద్ పాషా, షఫీ, కలిపాక సత్యనారాయణ, అక్బర్, గుణ, పవన్, అదర్ష్, రఘు, కుమార్, రాజు, రఘునాథ్, వాసు, దేవా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కే సిక్స్ ,జి టి పి ఎల్ సంస్థల అధినేత సామ జై ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతి పంపిణీ

నిజాంబాద్ జిల్లా వాయిస్ టుడే (సెప్టెంబర్ 18). : నిజాంబాద్ జిల్లాలోని “”ఆర్మూర్ పట్టణంలోని కే సిక్స్ ,జి టి పి ఎల్ సంస్థల అధినేత సామ జై ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో గత 11 సంవత్సరాల నుంచి మట్టి గణపతి పంపిణీ “”కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని మంచి ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సామ జై ప్రకాష్ రెడ్డిని రాష్ట్ర మంత్రివర్యులు ప్రశాంత్ రెడ్డి ,జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు పీయూసీ చైర్మన్ ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ,ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, బీగాల గణేష్ గుప్తా, రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ చైర్మన్ ఆకుల లలిత , ఆరోగ్య శాఖ చైర్మన్ సర్జన్ డాక్టర్ మధు శేఖర్ తదితర ప్రజా ప్రతినిధులు మరియు కలెక్టర్లు ,జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఆర్మూర్ లోని కే సిక్స్ జి టి పి ఎల్ కార్యాలయంలో ఇన్చార్జ్ రాజేశ్వర్, సునీల్ ,సందీప్ ,లక్ష్మీ దుర్గ ,సంతోష్, జక్రాన్పల్లి సాంబార్ నవీన్ , శివ ,సాయి ,లింబాద్రిమరియు టెక్నీషియన్లు పాల్గొని తదితరులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆర్మూర్ రాజేశ్వర్ , కే సిక్స్ సిక్స్ సునీల్ , ఎన్సీఎన్ సందీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సంస్థ అధినేత సామ జై ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్లో ప్రతి సంవత్సరం మట్టి గణపతి పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు వారు తెలిపారు .అదేవిధంగా పర్యావరణాన్ని పరిరక్షించాలని సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంస్థ అధినేత సామ జయప్రకాష్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .సంస్థ అభివృద్ధికై తాము ఎల్లప్పుడూ ముందుంటామని సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తామని తెలిపారు.



## గణపతి హెూమం నిర్వహించి గణేష్ విగ్రహ ప్రతిష్టాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్


భువనగిరి , సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే) భువనగిరి పట్టణం 23వ వార్డు ఇందిరానగర్ లో వినాయక చవితి సందర్భంగా అరుంధతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని విగ్రహాన్ని ఉదయం 6 గంటలకు ప్రతిష్టాపన చేసి గణపతి హెూమం నిర్వహించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి అరుంధతి అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాము కుల మతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా పండుగ నిర్వహించుకుంటూ మన సంస్కృతిని సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేయడం కోసం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజు ఏదో ఒక్క కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నాము పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని ఆగణనాథుని వేడుకోవడం జరిగింది ఈకార్యక్రమంలో అరుంధతి అధ్యక్షులు గోపే బాబు కోశాధికారి బర్రె నరేందర్ ప్రధాన కార్యదర్శి దర్గాయి గణేష్ గౌరవ సలహాదారులు బండారు రవివర్ధన్ కరకాల సుదర్శన్ ఈశ్వర్ బాబు కిరణ్ నర్సింగరావు నరేష్ రాజు మల్లేష్ భరత్ నరాల కృష్ణ కిరణ్ తరుణ్ తిరుమలేష్ నవీన్ రాజేష్ మహేష్ సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న వ్యాపారవేత్త పత్తి సంతోష్ సేట్



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రం లోని సోమవారం నాడు ఎవరైనా ఆపదలో ఉన్నారని తన దృష్టికి తీసుకు వస్తే చాలు వారిని ఆర్థికంగా ఆదుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు పిట్లం కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పత్తి సంతోష్ సెట్. అవసరం ఉన్నవారికి ఆదుకోవడమే కాకుండా ఆలయాల్లో అన్నదానాలు, ఆలయల అభివృద్ధికి విరాళాలు అందజేస్తున్నారు. అదేవిధంగా బోనాల పండుగల రోజు వందల సంఖ్యలో పాల్గొన్న భక్తుల కోసం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గతంలో బోనాలలో పాల్గొన్న మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. పత్తి సంతోష్ సెట్ సొంత గ్రామమైన పెద్ద కొడపగల్ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో ఎవరు స్వర్గస్తులైన అయినా సరే వారి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేస్తారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి పత్తి సంతోష్ సెట్ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. సోమవారం పిట్లం మండల కేంద్రంలోని ఆయన ఆఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దకొడద్గల్ మండలం పోచారం వాసులు పాల్కే ఖేతన్, పాల్కే కృప యూట్యూబ్లో క్లాసులు విని మెడిసిన్ సీటుకొట్టారు. అయితే డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న పత్తి సంతోష్ సెట్ ముందుకొచ్చి రూ.21 వేల నగదును వారికి అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పిట్లం జడ్పిటిసి అరికేల శ్రీనివాస్ రెడ్డి, పెద్ద కొడంప్గల్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, గంగా సందీప్, పతి సంతోష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడో వార్డులో వెలగని విద్యుత్ దీపం పట్టించుకొని భూంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో నెల రోజులుగా విద్యుత్ దీపాలు వెలగడం లేదని భూంపల్లి గ్రామం హెల్పర్ గా విధులు నిర్వహిస్తున్న వాకుమారి నందం కి చెప్పగా ఆయన ఐదు విద్యుత్ దీపాలు గ్రామపంచాయతీలో ఉన్నాయని చెప్పడం జరిగింది ఆ ఐదు విద్యుత్ దీపాలు ఏడో వార్డులో అమర్చాలని చెప్పినా కానీ అతను ఆ విద్యుత్ దీపాలు పెట్టకుండా ఐదు విద్యుత్ దీపాలు తనకు నచ్చిన గల్లీల విద్యుత్ దీపాలు అమరుస్తున్నారు హెల్పర్గా విధులు నిర్వహిస్తున్న వాగుమారి నందం ని విధుల్లో నుంచి తొలగించాలని ఏడో వాడు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి స్పందించి ఏడో వార్డులో వెలగని విద్యుత్ దీపాలు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఏడో వాడు గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## ఎల్లారంతండాలోలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే హన్మంతు షిండే

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం లోని ఎలారం తండాలో శ్రీ సంత్ గంగాజి బాపు మహారాజ్ సంస్థాన్ ఎల్లారం తండాలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే హన్మంతు షిండే, మరియు బిచ్కుంద మండలం ప్రజా ప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు చైర్మన్లు వైస్ చైర్మన్ లు, ఎల్లరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే హన్మంతు షిండే కి ఎల్లారాం తండ నాయకులు ప్రజలు ఘనంగా సన్మానించారు.



## మట్టి వినాయకున్ని పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.18(వాయిస్ టుడే) ముధోల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యములో వినాయక చవితి సందర్భముగా సహజ మట్టి విగ్రహాలను ఉచితముగా పంపిణి చేయడం జరిగింది.ఈ విదంగా ప్రతి ఒక్కరు సహజ మట్టితో తయారుచేసిన వినాయకున్ని పూజించాలని పర్యావరణాన్ని కాపాడాలని. పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,ముధోల్ సర్పంచ్.వెంకటాపుర్. రాజేందర్,సబ్ ఇన్స్పెక్టర్.సాయి కిరణ్ గ్రామ ప్రజలకు తెలియచేసారు. ఈ పంపిణి కార్యక్రమము లో సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిరణ్ , సర్పంచ్ రాజేందర్ , ఉప సర్పంచ్ సంజీవ్ దొంతులవర్ , ఎంపీటీసీ భూమేష్ దేవోజి , రెవెన్యూ జూనియర్ సాయినాథ్ కందోళ్ళ , వార్డ్ మెంబెర్ అయిటి యోగేష్ నాయకులూ, శివరామ్, సంగోళ్ల పోతన్న , కోరి పోతన్న , ఇరిగేషన్ శ్యామోళ్ళ గంగాధర్ గ్రామస్తులు , యువకులు పిల్లలు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి మహాసభలకు తరలి వెళ్లిన బుడగ జంగాలు

### రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి భారీగా తరలిన నాయకులు

ముస్తాబాద్ సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) హైదరాబాద్ రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయి మహాసభలు విజయవంతం చేయడానికి రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల నుండి భారీగా తరలి వెళ్లిన బుడగజంగాల నాయకులు . రాబోయే ఎన్నికలలో చట్ట సభలలో అడుగుపెట్టడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బుడగ జంగాలు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కడమంచి రవి, నాయకులు శ్రీనివాస్, రాజేష్, సాయిలు, యాదగిరి,బద్రి, దుర్గయ్య ,దేవేందర్,శేఖర్, మల్లయ్య ,నరేష్,తిరుపతి, రాజు,యూత్ నాయకులు పాల్గొన్నారు.



## అనుమతి లేని డిజె సౌండ్స్‌పై చర్యలు

### సిరిసిల్ల డిఎస్పీ ఉదేయ్ రెడ్డి

ముస్తాబాద్ సెప్టెంబర్. 18 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న. సిరిసిల్ల. జిల్లా

గణేష్ చతుర్దశి సందర్భంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల వద్ద కానీ నిమార్జనం రోజున కానీ అనుమతులు లేకుండా డిజె లు పెడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పీ ఉదేయ్ రెడ్డి తెలిపారు.ఈ రోజు ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిజే యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ మాట్లాడుతూ.ఎటువంటి అనుమతి లేకుండా డిజె లు ఉపయోగిస్తే వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.పోలీస్ వారి సూచనలు అతిక్రమించి ఎవరైనా డిజె లు పెడితే అట్టి డిజె లను సీజ్ చేసి కేసులు నమోదు చేయటం జరుగుతుంది అని వినాయక చవితి దృష్టిలో ఉంచుకొని అనుమతి లేకుండా డిజె పెట్టవద్దని హెచ్చరించారు. డిఎస్పీ .వెంట రూరల్ సి.ఐ సదన్ కుమార్,ఎస్.ఐ శేఖర్ ఉన్నారు.



## భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గారంటీల ప్రచారం

భువనగిరి ( వాయిస్ టుడే సెప్టెంబర్:18 ) ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ పీవీ విష్ణునాథ్ భువనగిరి విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ తదనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని, నిన్న విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఇంటింటి ప్రచారంలో భాగంగా ఏఐసీసీ జనరల్ సెక్రటరీతో కలిసి పట్టణంలోని ప్రజలకు తెలియజేసిన శివరాజ్ గౌడ్ ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 19 సెప్టెంబరు, 2023



## అత్యవసరంగా రక్తదానం చేసిన యువకుడు మనోజ్

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో రక్తహీనతతో చికిత్స పొందుతున్న కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన స్వాతి (45) అనే పేషంట్ కి బి పాసిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా మండలానికి చెందిన మనోజ్ గారి సహకారంతో వారికి కావలసిన బి పాజిటివ్ రక్తం సకాలంలో అందచేసి ప్రాణాలను కాపాడడం జరిగింది. ఒక్క ఫోన్ చేయగానే స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చినందుకు మనోజ్ ని జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు, KBS బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్ జీవన్, వెంకట్, సంపత్ లు పాల్గొన్నారు.

## విఘ్నే శ్వరుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**– జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే...**



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం వినాయక చవితి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే హనుమంత్ షిండే జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు పండుగ శు భాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను ప్రతిష్టించుకొని భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు విగ్నేశ్వరుని ఆశీస్సులతో సుఖ సంతోషాలు నింపాలని గణనాథుడి ఆశీస్సులతో సీఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం తెలియపరిచారు.

## బంగారం వెండి ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలోని సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో గాంధీ చౌక్ లోని గోవింద్ ప్రసాద్ సేటు ఇంట్లో ఇద్దరు మగ వ్యక్తులు వచ్చి బంగారు వెండి వస్తువులకు మెరుగులు ఇచ్చే పౌడర్ మా వద్ద ఉందని చెప్పగా గోవింద్ ప్రసాద్ వారి భార్య పుష్ప ఆమె యొక్క బంగారు పుస్తెలతాడును వారికి ఇచ్చి ఇంటిలోకి నీళ్ల తేవడానికి వెళ్లగానే వారు అట్టి పుస్తెలతాడును తీసుకొని పారిపోవడం జరిగింది. కేసు నమోదు చేసుకున్న మద్నూర్ పోలీసులు సిసి ఫుటేజ్ లను పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పై వచ్చి నట్టుగా తెలుస్తున్నది. వారి గురించి పోలీసులు గాలిస్తున్నారు.



## కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

కరీంనగర్, సెప్టెంబర్ 18 (వాయిస్ టుడే): కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మండల ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని గణపతి దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి రమాదేవి దంపతులు, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీవో స్పందన, శాలిని, లచ్చయ్య, మల్లేశం, దేవిక, కార్యదర్శులు శ్రీనివాస్ జ్యోతి దంపతులు, లచ్చయ్య, సుస్మిత నరేష్, అఖిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలి



**పెద్దవంగర:** అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని అంగన్వాడి టీచర్స్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు స్వరూప అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. తమ న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినాయకుడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులకు ఎంతోకాలంగా పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పదవి విరమణ పొందే ఉద్యోగులకు గ్రాట్యూటీ, పెన్షన్ సౌకర్యాన్ని తెలంగాణలో కూడా అమలుచేయాలన్నారు. రెగ్యులరేషన్, కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతలాంటి విషయాలను పట్టించుకోవడం లేదన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్లకు టీఏ, డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెంచుకోవడం శోషణీయం అన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని చెబుతున్నారు.

# ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో సీడీ మియ్యప్పన్‌కి ఘన స్వాగతం

### తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



కామారెడ్డి / ఎల్లారెడ్డి (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ కార్డ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన జహీరాబాద్ పార్లమెంట్ పరిధి ఎన్నికల అబ్జర్వర్, తమిళనాడు రాష్ట్ర సీనియర్ నాయకులు లిసీడీ మియ్యప్పన్ కి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచులు అనుబంధ సంఘాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్గత విభేదాలతో భగ్గుమన్న కాంగ్రెస్ ర్యాలీ

### కాంగ్రెస్ కార్యకర్తకు గాయాలు



సెప్టెంబరు 18 వాయిస్ టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా ఉన్న వర్గ విబేధాలు భగ్గు మన్నాయి. పథకాల గ్యారెంటీ కార్డ్స్ తో సిడబ్ల్యూసి సభ్యుడు మోహన్ ప్రకాష్ తో కలిసి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పట్టణంలో ప్రచార ర్యాలీ చేస్తుండగా తమ నేతలకు జిందాబాద్, జిందాబాద్ అంటూ రెచ్చిపోయి నినాదాలు చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుని తోపులాటకు జరిగి స్వల్ప ఉధృక్తతకు దారితీసింది. ఘర్షణలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. హుస్నాబాద్ శాసనసభ స్థానం నుండి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. అప్పటినుండి ఇరువురు నాయకులతో పాటు ఇరువర్గాల మధ్య అంతర్గతంగా కొనసాగుతున్న వివాదం నేడు ఒక్కసారి బగ్గుమని బయటపడింది. ఓ వైపు ఇరు వర్గాల మధ్య గొడవ జరుగుతుండగానే మరో వైపు కాంగ్రెస్ నాయకులు ప్రచార ర్యాలీ నిర్వహించారు.

## డబ్బింగ్ పూర్తి చేసిన లాల్ సలాం..



జైలర్ తో మంచి హిట్టును సొంతం చేసుకున్నారు కథానాయకుడు రజనీ కాంత్. ఇప్పుడాయన నుంచి రానున్న మరో తాజా చిత్రం 'లాల్ సలాం'. ఆయన కీలక పాత్రలో నటించిన ఈ సినిమాని తన కూతురు ఐశ్వర్య తెరకెక్కించారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిం చింది. విష్ణు విశాల్, విక్రాంత్ కథానాయకులు. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణాంతర పనుల్లో ఉంది. ఇందులో తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ ను రజనీ తాజాగా పూర్తి చేశారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు స్టూడియోలో రజనీ డబ్బింగ్ చెబుతున్న వీడియోను అభిమానులతో పంచుకుంది. క్రికెట్ నేపథ్యంగా సాగే ఓ ఆసక్తికర కథాంశంతో రూపొందిన యాక్షన్ చిత్రమిది. ఇందులో మొయిద్దీన్ భాయ్ అనే శక్తిమంతమైన పాత్రలో రజనీకాంత్ సందడి చేయనున్నారు. త్వరలో విడుదల తేదీ ప్రకటించను న్నారు. సంగీతం: ఏఆర్ రెహమాన్, ఛాయాగ్రహణం: విష్ణు రంగస్వామి.

## నటిగా నాకు బ్రేక్ వస్తుందని ఊహించలేదు: అనుష్క



అనుష్క నటించిన తాజా చిత్రం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. ఈ చిత్రంపై అనుష్క చాలా ఆశలు పెట్టుకున్నారు. కొంచెం ఆలస్యం అయినా ఇటీవల తెరపైకి వచ్చిన ఈ చిత్రం తెలుగుతోపాటు తమిళంలోనూ మంచి పేరు తెచ్చుకుంది. ఆమెకిది కమ్ బ్యాక్ చిత్రం అయిందనే చెప్పాలి. ఈ సందర్భంగా నటి అనుష్క మీడియాతో మాట్లాడుతూ 'నటిగా నాకు ఇంత బ్రేక్ వస్తుందని ఊహించలేదు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వంటి కొత్త కాన్సెప్ట్ తో కూడిన ఒరిజినల్ కథా చిత్రంలో నటించడం సంతోషంగా ఉంది. ఇకపై వరుసగా కొత్తతరం కథల్లో నటిస్తానని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం అనుష్క ఓ మలయాళం చిత్రంలో నటించిన సిద్ధమవుతున్నారు.


## కుమారి శ్రీమతిగా నిత్యమీనన్..!

వచ్చిన పాత్రలు కాకుండా నచ్చిన పాత్రలు చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును అందుకున్న ఈ భామ ప్రస్తుతం ధనుష్ 50వ సినిమాతో పాటు ఓ మలయాళ చిత్రంలోనూ నటిస్తోంది. అలాగే మరో కొత్త కథతో త్వరలోనే ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆమె ప్రధాన పాత్రలో రూపొందుతోన్న వెబ్ సిరీస్



'కుమారి శ్రీమతి'. శ్రీనివాస్ అవసరాల కథను అందించగా, గోమటేష్ ఉపాధ్యాయు దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ సంస్థలు నిర్మిస్తున్నాయి. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. రీసెంట్‌గా ఈ సిరీస్ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'అబ్దుల్ కలాం అంట.. రజినీకాంత్ అంట.. తర్వాత ఈవిడే నంట.. ఉద్యోగం సద్యోగం చేయదంట.. బిజినెస్సే చేస్తాదంట... కుటుంబాన్ని మొత్తం ఈవిడే లాక్కోస్తుందట. పెళ్లి గిళ్ల వద్దంట వదిన ఇట్టానే ఉండిపోదట' అంటూ నిత్యా మీనన్ క్యారెక్టర్ ను పరిచయం చేయడంతో వెబ్ సిరీస్ పై ఆసక్తి పెరిగింది. ఇందులో 'కుమారి శ్రీమతి' పాత్రలో నిత్యా మీనన్ కనిపించనుంది.

## 'భగవంత్ కేసరి' విడుదల వాయిదా..?



బాలకృష్ణ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'భగవంత్ కేసరి' సినిమా తెరకెక్కుతున్న విషయం అందరికి తెలిసిందే. ఈ సినిమా నుంచి ఇప్పటికే 'గణపతి బప్ప మోరియా' అంటూ గణేష్ పాటను విడుదల చేసి నందమూరి ఫ్యాన్స్ లో ఉత్సాహాన్ని నింపారు. ఓ వైపు ఈ పాట మిలియన్ల వ్యూస్ తో దూసుకు పోతుంటే, మరోవైపు సినిమా రిలీజ్ విషయంలో కన్ఫ్యూజన్ ఉందనే వార్తలు సోషల్ మీడియాలో వస్తున్నాయి. దసరా సందర్భంగా అక్టోబర్ 19న సినిమా విడుదల కానుందని ఇప్ప టికే ప్రకటించారు. అయితే ఇప్పు డున్న రాజకీయ పరిస్థితుల కారణంగా అనుకున్న సమయానికి రాకపోవచ్చు అని ప్రచారం జరుగుతోంది. చంద్ర బాబు నాయుడు అరెస్టు కేసు విషయంలో బాలకృష్ణ చాలా బిజీగా ఉన్నారని దీంతో సినిమా పోస్ట్ పోన్ అయ్యే చాన్స్ ఉందంటూ గాసిప్స్ మొదలయ్యాయి. అలాగే దసరా రేసులో రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు', విజయ్ 'లియో' చిత్రాలు కూడా రిలీజ్ అవుతుండటంతో ఈ చిత్రాన్ని కొన్ని రోజులు వాయిదా వేయాలనుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే వీటన్నింటిని కొట్టిపారేస్తూ విడుదల విషయంలో టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లో 'భగవంత్ కేసరి' అక్టోబర్ 19కే విడుదల అవుతుందని తెలిపారు. సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నాడు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

## తెలంగాణపై చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కేటీఆర్



**ముస్తాబాద్ సెప్టెంబర్ 18 (వాయిస్. టుడే ప్రతినిధి):** తెలంగాణ ఏర్పాటుపైన పార్లమెంట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపైన మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును, తెలంగాణ రాష్ట్రం కోసం 60 ఏండ్ల తెలంగాణ ప్రజలు చేసిన ఉద్యమాలను తక్కువ చేసి మాట్లాడేలా ప్రధానమంత్రి పదేపదే తన అక్కస్సును వెళ్లగక్కుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపైన ప్రధానమంత్రి పార్లమెంట్ సాక్షిగా తన గుడ్డి వ్యతిరేకతను వెల్లగక్కడం ఇప్పటికే అనేకసార్లు చూసామన్నారు. తెలంగాణ సమాజమంతా కొట్లాడి సాధించుకున్న తెలంగాణ త్యాగాల పునాదుల పైన ఏర్పడిందని, అలాంటి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంబురాలు జరగలేదన్న నరేంద్ర మోడీ, చరిత్ర తెలుసుకోవాలని హితవు పలికారు. కోట్లాది ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న చారిత్రక అంశాల పట్ల ప్రధానమంత్రి సున్నితంగా వ్యవహరించడం నేర్చుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సంబరాలు జరగలేదు అనడం ప్రధానమంత్రి అహంకారానికి, అజ్ఞానానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించే ఉద్దేశంతో ప్రధానమంత్రి పదేపదే కోట్లాదిమంది తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేవలం స్వార్థ రాజకీయాల కోసం ప్రజల మనోభావాలతో అడుకోవడం మానుకోవాలని, చారిత్రక అంశాల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూ, అర్థం చేసుకొని మాట్లాడాల్సిన అవసరం ప్రధానమంత్రి ఇలాంటి హోదాల్లో ఉన్న వ్యక్తులకు అత్యంత అవసరమని సూచించారు. తెలంగాణపై మోడీ వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్ .మోడీ ద్రోహాలను గుర్తు చేశారు. పార్లమెంట్ అమృతకాల సమావేశాలని పేరుపెట్టి తెలంగాణ పై విషం చిమ్మడం ఏ సంస్కారానికి గుర్తని ప్రశ్నించారు. తెలంగాణ అంటేనే గిట్టనట్టు.. పగబట్టినట్టు రాష్ట్ర పుట్టుకను ప్రశ్నించడం పద్ధతేనా అన్నారు. మా దశాబ్దాల కల నెరవేరిన నాడు అంబరాన్ని అంటిన తెలంగాణ సంబరాలు అటు ఆదిలాబాద్ నుంచి ఇటు ఆలంపూర్ దాకా తెలంగాణ వ్యాప్తంగా జరిగిన ఉత్సవాలు కనిపించలేదా ? అని ప్రశ్నించారు. గాంధేయ మార్గంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో రక్తపాతం జరిగిందనడం ఆత్మగౌరవ పోరాటాన్ని పార్లమెంట్ సాక్షిగా అవమానించడమే అన్నారు. గతంలో తల్లిని చంపి బిడ్డను తీసారని అజ్ఞానం.. అహంకారంతో ఇంకెన్నిసార్లు తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తారన్నారు. ప్రజాస్వామ్య దేవాలయంలో ప్రతిసారి పనిగట్టుగొని మా ఆత్మగౌరవాన్ని గాయపర్చి ఎందుకు ఆనందిస్తున్నారని ప్రశ్నించారు. వడ్లు కొనండని అడిగితే నూకలు బుక్కమని మా రైతుల్ని కించపర్చిండు.. మీ కేంద్రమంత్రి, ఆవుచేలో మేస్తే దూడ గట్టున మేస్తదా..మీలాగే మీ మంత్రులు తెలంగాణ పట్ల తీవ్ర వ్యతిరేఖత నింపుకున్నారన్నారు. నిధుల మూటలు ఎట్లాగూ మా రాష్ట్రానికి ఇవ్వని ప్రధాని, కనీసం.. మాటల్లోనైనా మర్యాద చూపించాలని సూచించారు. కోటి ఆశలు.. ఆకాంక్షలతో పురుడుపోసుకొన్న కొత్త రాష్ట్రానికి సహకరించక పోగా..ఆది నుంచి కక్షను పెంచుకొని.. ప్రధాని వివక్షనే చూపిస్తున్నారన్నారు. ఏడు మండలాలు గుంజుకొని.. లోయర్ సీలేరు ప్రాజెక్టును లాక్కొని పురిట్లోనే మీరు చేసిన తొలిద్రోహాన్ని తెలంగాణ మర్చిపోదన్నారు. నీతి ఆయోగ్ చెప్పినా నీతి లేకుండా మిషన్ కాకతీయ.. మిషన్ భగీరథలకు నిధులను నిరాకరించిన కేంద్రం వైఖరి తెలంగాణ ప్రజలకు గుర్తుండిపోతుందన్నారు. కృష్ణాలో నీటి వాటాలు తేల్చకుండా పదేండ్లుగా దక్షిణ తెలంగాణ రైతుల్ని దగాచేస్తున్న మీ పగను ఎట్లా అర్థం చేసుకోవాలన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించుకుపోయి దశాబ్దాల కలని కల్లలు చేసిన మీ దుర్మార్గాన్ని తెలంగాణ క్షమించదన్నారు. 157 మెడికల్ కాలేజీల్లో.. ఒక్కటి ఇవ్వకుండా గుండుసున్నా చేసారంటే..మీకు తెలంగాణపై ఎంత కోపమో తెలుసున్నారు. పైన అప్పర్ భద్ర.. కింద పోలవరం.. ఇంకెక్కడో కెన్‌బెత్వాకు జాతీయ హోదా ఇచ్చి.. మధ్యలో తెలంగాణకు మొండిచేయి ఎందుకు చూపారో మీ గుడ్డి వ్యతిరేఖత చూస్తే అర్థం అవుతుందన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఉరేసి.. గిరిజన వర్సిటీని పక్కన పెట్టి, సింగరేణి బొగ్గు బావుల్ని వేలం వేసి, ఐటీఐఆర్‌ను రద్దు చేసి, హైదరాబాద్‌కు ఆర్బిట్రేషన్ సెంటర్ తరలించి అడుగడుగునా తెలంగాణ ప్రగతికి అడ్డంకులు కల్పించారన్నారు. ఒక వైపు నిధులివ్వరు%ా% సొంత ఆర్థిక వనరులు సమకూర్చుకుంటే ఆంక్షలు విధించిన తీరుని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణకు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తే పగతో జుమ్లా.. హమ్లాలు చేసే డబుల్ ఇంజన్ సర్కారు మీదన్నారు. ఈడీ.. ఐటీ.. సీబీఐ లాంటి వేట కుక్కలతో ప్రభుత్వాలను పడగొట్టడమే పనిగా పెట్టుకున్న ప్రధాని, ప్రజాస్వామ్యం గురించి సుద్దులు చెప్పడం విచిత్రం అన్నారు. తెలంగాణపై వ్యతిరేకత నింపుకున్న మీరు డబుల్ ఇంజన్ నినాదంతో ఊదరగొట్టినా తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు కూడా రావన్నారు. డిపాజిట్లు పోగొట్టుకోవడంలో మీరు మళ్లీ సెంచరీ కొట్టడం పక్కా అన్నారు. తెలంగాణ పుట్టుకనే అవమానించిన బీజేపీకి, ఇక్కడ పుట్టగతులు ఉండవని తెలుసుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం ఆపి, అదే పార్లమెంట్ సాక్షిగా బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. ద్వేషం కాదు.. దేశం ముఖ్యమని, దేశం అంటే రాష్ట్రాల సమాహారం అని తెలుసుకోవాలన్నారు.

# ప్రమాదాల నివారణకు హైబ్రిడ్ (పొట్టి) తాటిచెట్ల పెంపకం



**గోపాలరావుపేట (వాయిస్ టుడే):** రామడుగు మండలం గోపాల్రావుపేట గ్రామంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్ పొట్టి తాటి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఒక తాటి పండు మొలకలో ఉన్న పోషకాహారం సృష్టిలో మరి ఏ జాతిలో లేదని పరిశోధనల లో తేలింది. తాటి పండ్ల నుండి పెక్టిన్ అనే పదార్థం తీయవచ్చు. మన దేశం ఏటా 5000 కోట్ల పెక్టిన్ దిగుమతి చేసుకుంటున్నాం. దీనిపై పరిశోధనలు ప్రోత్సహిస్తాం. తాటి పండ్ల నుండి, గేగుల నుండి పిండి, పశువుల దాణా తయారీ పై పరిశోధనలు మంచి ఫలితాలు ఇచ్చాయి. బీహార్ రాష్ట్రంలోని పాట్నా నలంద భగల్పూర్ జిల్లాలోని తాటి చెట్లు కేవలం ఐదు నుంచి 30 ఫీట్ల వరకే పెరిగి మన 100 ఫీట్ల తాటి చెట్లతో పోలిస్తే చాలా చిన్నవిగా ఉండటం వల్ల మన గీత కార్మికులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని గుర్తించి అక్కడ నుంచి ఆ విత్తనాలు తెప్పించి ఇస్తున్నాము. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ వారి సొంత ఖర్చులతో పొట్టి తాటి చెట్టు విత్తనాలను బీహార్ రాష్ట్రం నుండి తెప్పించడం జరిగిందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. గౌడన్నలకు 5లక్షల మరణ బీమా, 3లక్షలతో ప్రమాదబీమను బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్నది. 50 సంవత్సరాలు నిండిన గౌడన్నలకు అసరా పెన్షన్లు ఇస్తున్నాం. హరితహారం కార్యక్రమం ద్వారా తాటి ఈత వనాలను పెంచడం జరుగుతుందనీ తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఈత చెట్లను, తాటి చెట్లు ఇవ్వడం జరుగుతుందనీ పేర్కొన్నారు. 50వేల పొట్టి తాడిచెట్లను (హైబ్రిడ్) అందించడం జరుగుతుంది. ప్రమాదాల నివారణకు హైబ్రిడ్ చెట్లను అందించడం జరుగుతుంది. గౌడన్నలు హైబ్రిడ్ చెట్లను సంరక్షించుకోవాలనీ సూచించారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసిఆర్ నక్కజిత్తుల మాటలు ఇక ఎవ్వరూ నమ్మి మోసపోరు



నర్సాపూర్ సెప్టెంబర్ 18 వాయిస్ టుడే : సీఎం కేసీఆర్ నక్కజిత్తుల మాటలను ఇక తెలంగాణ ప్రజలు ఎవ్వరూ కూడా నమ్మి మోసపోరని సిడబ్ల్యుసి సభ్యులు సతేజ్ డి. పాటిల్ టిపిసిసి జనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెదక్ పార్లమెంట్ ఇన్చార్జ్ గాలి అనిల్ కుమార్ లు అన్నారు. ఆదివారం తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి భారీ బహిరంగ సభలో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ జాతీయ నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీ పథకాలను వివరించడానికి నియోజకవర్గం కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశానికి సిడబ్ల్యూసి సభ్యులు సతేజ్ డి. పాటిల్ టిపిసిసి జనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపిసిసి ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జ్ గాలి అనిల్ కుమార్, టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుక్కుగూడ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇస్తున్న 6 గ్యారెంటీ హామీ పథకాలు ఈ విధంగా ఉన్నాయని వివరించారు.

1) మహాలక్ష్మి పథకం కుటుంబంలో మహిళకు నెలకు 2500 రూపాయల నగదు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.

2) రైతు భరోసా పథకం ఎకరాకు 15 వేల రూపాయల పెట్టుబడి ఆర్థిక సహాయం, వరి పంటకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ కూలీలకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం.

3) గృహ జ్యోతి పథకం గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు.

4) ఇందిరమ్మ ఇంటి పథకం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం.

5) యువ వికాస పథకం విద్యార్థులకు ఐదు లక్షలతో విద్య భరోసా కార్డు.

6) చేయూత పెన్షన్ ఆసరా పెన్షన్ 4000 రూపాయలకు పెంపు. పథకాల గురించి వివరించారు. ఆ తర్వాత సీతారాంపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పథకాలను వివరించి చెప్పారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, కిసాన్ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్ , ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనారు.

# దుబ్బాక పట్టణంలో పర్యటించిన దాద్రా నగర్ ఆవేలి పీసీసీ అధ్యక్షుడు మహేష్ శర్మ

**దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 18:** తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని దాద్రా హవేలీ దామండు అయ్యోమ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ శర్మ అన్నారు సిద్ధిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు కార్డు విడుదల కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ కార్డులు పథకాలు అమలు చేస్తున్నారన్నారు తెలంగాణ ఇస్తే ఏపీ నష్టం జరుగుతుందని తెలిసిన కూడా తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అని గుర్తు చేశారు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది సోనియాగాంధీ అయితే గోస చేసింది కేసీఆర్ అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిలిండర్ ద్వారా 400 అయితే బిజెపి ప్రభుత్వం ఇప్పుడు 11 వందలు చేశారు అని విమర్శించారు పలు రాష్ట్రాలతో పాటు తెలంగాణలో బిజెపి ఓడిపోతుందని తెలిసే ఎన్నికల కోసం 200 గ్యాస్ ధర తగ్గించిందని ఆరోపించారు బిజెపి అధికారంలోకి వస్తే గ్యాస్ ధర నాలుగు ఐదు వేలు అయినా ఆశ్చర్య పోవడం అవసరం లేదని అన్నారు తెలంగాణ ప్రభుత్వం వస్తే అబద్ధాలు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరికీ మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ వైపు నడవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నిజోకవర్గం స్తే కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.



## క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం అభినందనీయం



**పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్ 18( వాయిస్ టుడే):** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం అభినందనీయం అని స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన నాంపల్లి సిద్ధార్థ నాలుగో తరగతి చదువుతుండగా గత నెలలో పెద్దపల్లిలో జరిగిన క్రీడా పాఠశాల ఎంపికలో ప్రతిభ కనబరిచి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ కి ఎంపిక కావడం జరిగింది. అదేవిధంగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఎండి మునీబ్ ఏడవ తరగతి చదువుతుండగా వాలీబాల్ అకాడమీ ఎంపికలో మంచి ప్రతిభ కనబరిచి సిరిసిల్ల వాలీబాల్ అకాడమీ కి ఎంపిక కావడం జరిగింది.వీరిని సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరగోని రవీందర్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్ సామల హరికృష్ణ, పురం రమణ, సీనియర్ క్రీడాకారులు జిలాని, బొల్లి సత్యం, సిద్ధ తిరుపతి, దొడ్ల దేవేందర్, శ్రీశైలం,స్టూడెంట్స్ పేరెంట్స్ నాంపల్లి శ్రీధర్, మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో నిబంధనకు విరుద్ధంగా వైన్స్ షాప్ నిర్వహణ




**దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 18:** సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో శ్రీ రేణుక వైన్స్ షాప్ కు నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు శ్రీ రేణుక వైన్స్ షాప్ ఎలాంటి నిబంధనలు లేకుండా 21 యొక్క సంవత్సరం పూర్తి అయిన వారు మాత్రమే వైన్స్ షాప్ లో మద్యాన్ని విక్రయించారని ప్రభుత్వ నిబంధనలు చేసిన మద్యాన్ని విక్రయించాలని ప్రభుత్వ నిబంధనలు చేసిన ఇక్కడ మాత్రం కనీసం వైన్స్ షాప్ లో ఎటువంటి నిబంధనలు పాటించడం లేదు ఇష్టానుసారంగా మద్యాన్ని విక్రయిస్తున్నారన్నారు వినియోగదారుల కోసం మధ్య ధరల బోర్డులను ఏర్పాటు చేయ లేదు ఇక్కడ విచ్చలవిడిగా 21 యొక్క సంవత్సరాల లోపు వారికి మద్యని విక్రయిస్తున్నారు ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఆరోపిస్తూ తెలిపిన వైన్స్ యాజమాన్యం పట్టించుకోకపోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షణకు కృషిలో భాగంగా వెంకటరావుపేటలో మట్టి వినాయకుల పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు



**దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 18:** అభివృద్ధితో మానవ సమాజానికి విడదీయ రాణి అనుబంధం ఉందని ప్రకృతి రక్షించుకుంటూ దైవ ఆరాధన చేసుకుంటూ మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావుపేటలో వినాయక సౌత్ ని పురస్కరించుకొని మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు ప్రాచీన కాలంలో సైతం ప్రకృతి దేవరాధారంగా ఆదరించే వారు అన్నారు లాసర ప్యారిస్ తో వినాయక విగ్రహాలతో పర్యావరణ కార్య క్రమంలో ఏర్పడుతుందని పేర్కొన్నారు విగ్రహాల సైజు రంగులతో సంబంధం లేకుండా భక్తిశ్రద్ధలు ముఖ్యమని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ నాయకులు మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు రైతుబంధు అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగళ్ల పరశురాములు పలువురు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు



**నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.18(వాయిస్ టుడే):** మండల కేంద్రమైన ముధోల్తో పాటు వివిధ గ్రామాల్లో సోమవారం వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రధాన కూడళ్లలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రతిష్టించారు. గ్రామాల్లో ఐదు రోజులు, ఏడు రోజులు, తొమ్మిది రోజులపాటు పూజలు నిర్వహించి నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుంది. వినాయక మండపాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్థానిక గణపతి గుట్టలోని ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని పండితులు పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముధోల్ సీఐ వినోద్ రెడ్డి, ఎస్సై సాయి కిరణ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎక్కడ చూసిన పండుగ సందడి కనిపించింది.